శ్రీరస్తు శుభమస్తు

శ్రీ రామ భుజంగ ప్రయాత స్తోత్రం

- భావార్థముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ రామ భుజంగ ప్రయాత స్తోత్రమ్ - భావార్థముతో -

01. విశుద్ధం పరం సచ్చిదానందరూపం
గుణాధారమాధారహీనం వరేణ్యం।
మహాంతం విభాంతం గుహాంతం గుణాంతం
సుఖాంతం స్వయంధామ రామ ప్రపద్యే॥

పరిశుద్ధుడు, మాయాతీతుడు, సచ్చిదానందరూపుడు, గుణాధారుడు, ఆధార హీనుడు, శ్రేష్ఠుడు, అఖండముగా వెలుగువాడు, బుద్ధికి అతీతుడు (గుహకు ఆవతల నున్నవాడు), గుణములకంత ముందుండువాడు, సుఖస్థానమైనవాడు, స్వయం ప్రకాశితుడు అయిన రాముని చేరుచున్నాను.

02. శివం నిత్యమేకం విభుం తారకాఖ్యం
సుఖాకార మాకారశూన్యం సుమాన్యమ్।
మహేశం కలేశం సురేశం పరేశం
నరేశం నిరీశం మహీశం ప్రపద్యే॥

మంగళముల నొసగువాడు, నిత్యుడు, సజాతీయాది భేదత్రయ రహితుడు, సర్వవ్యాపకుడు, తారక నాముడు, సుఖాకారుడు, ఆనందు తప్ప వేరే ఆకారము లేని వాడు, మిక్కిలి పూజ్యనీయుడు, మహేశ్వరుడు, సర్వకళలకు ప్రభువు, దేవతలకు ప్రభువగువాడు, పరమేశ్వరుడు, సర్వజనాధిపతియు, ఈ భూమికంతకు ప్రభువగు శ్రీరాముని చేరుచున్నాను.

03. యదా వర్ణయ త్కర్ణమూలేంతకాలే
శివో రామ రామేతి రామేతి కాశ్యామ్।

తదేకం పరం తారక బ్రహ్మరూపం
భజేహం భజేహం భజేహం భజేహం॥

శివుడు వారణాసిలో మరణ సమయమున ప్రాణుల చెవిలో రామ రామ రామ అని చెప్పునట్టి ఏకైక తారక బ్రహ్మరూపమైన రామునే సదా సేవింతును.

04. మహారత్నపీఠే శుభే కల్పమూలే
సుఖాసీన మాదిత్య కోటి ప్రకాశం।
సదా జానకీ లక్ష్మణోపేత మేకం
సదా రామచంద్రం భజేహం భజేహం॥

శుభప్రదమైన కల్పవృక్షము మూలమందు సుఖముగా కూర్చుండి వేయి సూర్యుల వలె ప్రకాశించుచు నిత్యము సీతాలక్ష్మణ సహితుడై యుండు నా రాముని అను నిత్యము భజించెదము.

05. క్వణద్రత్న మంజీర పాదార విందం
లసన్మేఖలాచారు పీతాంబరాఢ్యం।
మహారత్న హారోల్లస త్కౌస్తు భాంగం
సదచ్చంచరీ మంజరీ లోల మాలమ్॥

శ్రీరామా! నీ పాదపద్మములు, మ్రోయుచున్న రత్నపుటందెలతో ఎంత శోభాయమానముగా నున్నవి. నీ నడుము తళతళలాడు మొలత్రాడుతో బిగించిన పట్టుబట్టలతో ప్రకాశించుచున్నది. నీ వక్షస్థలము గొప్ప గొప్ప రత్నహారములతో కౌస్తుభమణితో, పూలగుత్తులతో, శబ్దము చేయుచూ ముసురుతున్న తుమ్మెదలు కమ్మిన పూలదండలతో చూడయింపుగావుంది.

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

06. లసచ్చంద్రికాస్మేర శోణాధరాభం
సముద్య త్పతంగేందుకోటి ప్రకాశమ్।
సమద్బ్రహ్మరుద్రాది కోటీర రత్న
స్ఫురత్కాంతి నీరాజనారాధి తాంఘ్రింమ్॥

నీ చిరునవ్వు వెన్నెలవలె తళతళలాడుతోంది. నీ క్రింది పెదవి ఎర్రని కాంతితో మెరుస్తున్నది. ఉదయించిన కోటి సూర్య చంద్రుల కాంతితో వెలుగుచున్నావు. బ్రహ్మాది దేవతలు నీకు తలలు వంచి నమస్కరించగా వారి కిరీటముల రత్న కాంతులు నీ పాదములకు హారతి పడుతున్నాయి.

07. పురప్రాంజలీనాంజనేయాది భక్తా
స్స్వచిన్ముద్రయా భద్రయా బోధయంతమ్।
భజేహం భజేహం సదా రామచంద్రం
త్వదన్యం నమన్యే నమన్యే నమన్యే

ఎదుట అంజలి ఘటించి ప్రార్థించుచూ నిలిచి యున్న ఆంజనేయాది భక్తులకు మంగళకరమైన చిన్ముద్రతో జ్ఞాన బోధ చేయు చున్న ఓ రామా! నే నెల్లప్పుడును నిన్నే సేవింతును. నిన్ను కాక మరొకరిని స్మరింపను. ముమ్మాటికీ స్మరింపను.

08. యదామత్సమీపం కృతాంతః సమేత్య
ప్రచండప్రకోపై ర్భటైర్భీషయే న్మామ్।
తదావిష్కరోషి త్వదీయం స్వరూపం
సదాపత్ప్రణాశం సకోదండ బాణమ్॥

Kiron Type Institute

యముడు అతి భయంకరులైన దూతలచేత నన్ను సమీపించి నన్ను పలుకరింప ప్రయత్నించినప్పుడు, సజ్జనుల ఆపద పోగొట్టకోరి ధనుర్బాణములు ధరించియున్న నీ దివ్య రూపమును నాకు చూపుము స్వామీ!

09. నిజే మానసే మందిరే సన్నిధేహి
ప్రసీద ప్రసీద ప్రభో రామచంద్ర।
ససౌమిత్రిణా కైకయీ నందనేన
స్వశక్త్యా నుభక్త్యా చ సంసేవ్యమానః॥

భరత శత్రుఘ్న లక్ష్మణులచే అతి భక్తి శ్రద్ధలతో సేవింపబడు ఓ శ్రీరామా! నా యందు ప్రసన్నుడవై నా మానసమందిరమున నిలువుము స్వామీ!

10. స్వభక్తాగ్రగన్యైః కపీశైర్మహీశై
రనీకై రనేకైశ్చరామ! ప్రసీద।
నమస్తే నమోస్తీశ రామ ప్రసీద
ప్రశాధి ప్రశాధి ప్రకాశం ప్రభో మాం॥

నీ భక్తకోటిలో ప్రథములైన వానరాధి పతులతో, భూపతులతో అనేకాక్షౌహిణీ సేనలతో కూడి ప్రకాశిస్తున్న ఓ రామా! నీకు నమస్కరిస్తున్నాను. నా యందు ప్రసన్నుడవై నన్ను నడిపించుము. శాసించుము స్వామీ!

11. త్వమేనాశి దైవం మేయదేకం
నుచైతస్య మేతత్త్వదన్య న్నమన్యే।
యతోభూదమేయం వియద్వాయు
తేజో జలోర్వ్యాది కార్యం చరం చా చరంచ॥

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

ఏ చైతన్యము పంచభూతాత్మకమైనదో, దేనిని లెక్కపెట్ట శక్యము కాదో, దేనివల్ల చరచరా జగత్తు, ఓషధులు, అన్నము మొదలైనవి పుట్టాయో, ఆ చైతన్యము నీవే. వేరుకాదు. అన్నిటా మించిన అద్వితీయ దైవము నీవే!

12. నమస్సచ్చిదానంద రూపాయ తస్మై
నమోదేవదేవాయ రామాయ తుభ్యం।
నమో జానకీ జీవితేశాయ తుభ్యం
నమః పుండరీకాయ తాక్షాయ తుభ్యం॥

సచ్చిదానంద రూపుడవు, తత్వరూపుడవైన ఓ దేవదేవా! నీకు వందనము. జానకీ జీవిత నాథా! రామా! పద్మనయనా! నీకు నమస్సులు.

13. నమో భక్తి యుక్తానురక్తాయ తుభ్యం
నమః పుణ్యపుంజైక లభ్యాయతుభ్యం।
నమో వేదవేద్యాయ చాద్యాపుంసే
నమస్సుందరాయేందిరా వల్లభాయ॥

భక్తులందు అనురక్తి కలిగినవాడా నీకు వందనము. పుణ్యరాశులకు మాత్రమే లభ్యమయ్యే నీకు వందనం. వేదములచేత మాత్రమే తెలుసుకొనదగిన ఆది పురుషుడవైన నీకు నమస్కారములు. లక్ష్మీపతివి, అతి సుందరుడవు అగు నీకు నమస్సులు.

14. నమోవిశ్వకర్త్రే నమోవిశ్వహర్త్రే
నమోవిశ్వభోక్త్రే నమోవిశ్వమాత్రే।
నమోవిశ్వనేత్రే నమోవిశ్వజేత్రే
నమోవిశ్వపిత్రే నమోవిశ్వమాత్రే॥

Kiron Type Institute

విశ్వనిర్మాతవు! విశ్వమును హరించు వాడా! విశ్వభోక్త! విశ్వము పరిమాణమును తెలిసికొనగలవాడా! విశ్వనేత్రమా! విశ్వనాథా! విశ్వపిత! విశ్వమాత! వందనం.

15. నమస్తే నమస్తే సమస్త ప్రపంచ
ప్రభోగ ప్రయోగ ప్రమాణ ప్రవీణ।
మదీయం మనస్త్వ త్పద ద్వంద్వ సేవాం
విధాతుం ప్రవృత్తం సుచైతన్య సిద్ధ్యై॥

సమస్త ప్రపంచముయొక్క భోగ ప్రయోగముల ప్రమాణ విషయములో నేర్పు కలిగిన రామా! నా మనస్సు నీ చరణ కమలములనే ధ్యానించ కోరుచున్నది. చైతన్య సిద్ధి కలగాలని నీకు నమస్కారము చేయు చున్నాను.

16. శిలాऽపి త్వదంఘ్రిక్షమాసంగి రేణు
ప్రసాదార్ద్ధి చైతన్య మాధత్త రామ!।
నరస్త్వత్పదద్వంద్వ సేవావిధానా
త్సుచైతన్య మేతీతి కిం చిత్రమతః॥

నీ పాదరేణు స్పర్శా కటాక్షముచే, రాయికూడ చైతన్యమందింది. అటువంటి నీ పాదములనే ధ్యానించే నరుడు చైతన్యమందుననుటలో వింత ఏముంది?

17. పవిత్రం చరిత్రం విచిత్రం త్వదీయం
నరాయే స్మరంత్యతన్వహం రామచంద్ర।
భవంతం భవాంతం భరంతం భజంతో
లభంతీ కృతాంతం నపశ్యంత్యతోంతే॥

అతి పవిత్రమును, విచిత్రమును అయిన నీ చరిత్రమును స్వరించువాడు భవ బంధముల నుండి విముక్తుడౌతాడు. జగద్భారము వహించువాడా! నిన్ను సేవించువారు అనేక శుభములను పొందుతారు. మరణ కాలమున యమున చూడరు. అనగా పుణ్యలోకములను బడయుదురు.

18. సపుణ్య స్సగణ్య శ్శరణ్యోమమాయం
నరోవేదయోదేవ చూడామణింత్వాం।
సదాకారమేకం చిదానందరూపం
మనో వాగగమ్యం పరంధామ రామ!॥

ఓ రామా! ఏమానవుడు దేవతా శ్రేష్ఠుడవైన నిన్ను సద్రూపమైనది, చిద్రూపమైనది, అద్వితీయమైనది, ఆనందరూపమును - వాక్కునకుగాని మనస్సునకు గాని సర్వతత్వా తీతమైన పరమ తేజముగా గ్రహించునో వాడే పుణ్యాత్ముడు. అట్టివాడే ఉత్తముడు.

19. ప్రచండ ప్రతాప ప్రభావాభిభూత
ప్రభూతారి వీర! ప్రభో! రామచంద్ర!।
కథం తే బలం వర్ణ్యతేఽతీవబాల్యే
యతోఽఖండి చండీశ కోదండ దండః॥

తీక్షణమైన ప్రతాప, ప్రభావములతో గొప్ప శత్రువులను నిర్జించిన ఓ రామ! ఎవ్వరూ కదల్పరాని శివధనుస్సును బాల్యముననే ముక్కలుచేసిన నీ బలము నెట్లు వర్ణింతును.

20. దశగ్రీవ ముగ్రం సపుత్త్రం సమిత్రం
సరిద్దుర్గ మధ్యస్థ రక్షోగణేశం।

భవంతం వినా రామ! వీరో నరోవా
ఽసురో వాఽమరో వా జయే త్క స్త్రిలోక్యాం॥

ఓ రామచంద్రమూర్తీ! దుర్భేద్యమైన సముద్రములో చుట్టడిన దుర్గముతో అనేక అక్షౌహిణీల రాక్షస సైన్యమునకు ప్రభువై యుగ్రుడైయున్న దశగ్రీవుని పుత్ర మిత్ర బాంధవ సహితంగా యీ మూడు లోకాలలో ఏ నరుడుగాని, సురుడుగాని, అసురుడుగాని చంపగలడా?

21. సదా రామ రామేతి నామామృతం
తే సదారామ మానంద నిష్యంద కందం।
పిబంతం నమంతం సుదంతం హసంతం
హనూమంత మంతర్భజే తం నితాంతం॥

సజ్జనులకు సుఖదాయకమైన ఆనందరసమును ప్రవహింప జేయు రామనామ మను అమృతమును నిత్యము త్రాగుచు, ఆనంద మగ్నుడై వినయముతో దంతకాంతులను వెదజల్లెడు నవ్వుతో నుండెడి హనుమంతుని సదా స్మరింతును.

22. సదారామరామేతి నామామృతం తే
సదా రామమానంద నిష్యంద కందం।
పిబన్న స్వహం నన్వహం నైవమృత్యో-
ర్బిభేమి &ప్రాసాదాదసాదాత్తవైవ॥

నిత్యమును సజ్జనాశ్రయమైనది, ఆనంద ప్రవాహమునకు మూలమైనది 'రామ రామ' యను నీ నామామృతమును ప్రతిదినమును గ్రోలుచున్న నాకు నీ యనుగ్రహము వలన మృత్యుభయమే లేకుండెను.

23. అసీతాసమేతై రకోదండభూషై
రసౌమిత్రి వంద్యై రచండ ప్రతాపైః।
అలంకేశకాలై రసుగ్రీవ మిత్రై
రరామాభిధేయై రలందైవతైర్నః॥

సీతాసమేతమును, కోదండభూషితమును, లక్ష్మణాభి వందితమును, తీవ్ర ప్రతాపయుతమును, రావణాంతకమును, సుగ్రీవ సుఖము అగు రామునితో సంబంధము తప్ప మాకు ఇతర దేవతలతో పని లేదు.

24. అవీరాసన స్థైరచిన్ముద్రికాఢ్యై
రభక్తాంజనేయాది తత్త్వ ప్రకాశైః।
అమందారమూలై రమందారమాలై
రరామాభిధేయై రలం దైవతైర్నః॥

వీరాసనమువేయని, చిన్ముద్రవేయని, భక్తులగు ఆంజనేయాదుల తత్వప్రకాశము చేయని, మందారమూలమునందుండని, మందారమాలలేని, రామ సంబంధమే లేని యితర దేవతలతో మాకేమి పని.

25. అసింధు ప్రకోపై రవంద్య ప్రతాపై
రబంధు ప్రయాణై రమందస్మితాఢ్యైః।
అదండ ప్రవాసై రఖండప్రబోధై
రరామాభిధేయై రలందై వతైర్నః॥

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute

సముద్రమునందు కోపము చూపజాలని, నమస్కరింప దగిన ప్రతాపములేని, బంధువుల యిండ్లకువలె ప్రజల గృహములకు వెళ్ళి క్షేమము తెలిసికొనని, మందహాస సుందరముకాని, పితృవాక్యపరిపాలనచేయని, మార్గదర్శకముగా దండక ప్రవాసము సేయజాలని, అఖండజ్ఞాన విశేషములేని రామసంబంధములేని యితర దైవములతో మాకేమిపని?

26. హరేరామ! సీతాపతే! రావణారే
ఖరారే మురారేఽసురారే! పరేతి!।
తపంతం నయంతం సదాకాలమేనం
సమాలోకయా లోకయాశేష బంధో!।।

హరే రామ! సీతానాయక! రావణసంహార! ఖరహంతకా! మురాసురాంతకా! రాక్షస నాశక! పరమపురుషా! యని యెల్లప్పుడు స్మరించుచు కాలము గడుపు నన్ను కరుణింపుము.

27. నమస్తే సుమిత్ర సుపుత్రాభివంద్య!
నమస్తే సదాకైక యీా నందనేడ్య।
నమస్తే సదావానరాధీశవంద్య!
నమస్తే నమస్తే సదా రామచంద్ర!।

సుమిత్రా పుత్రునిచే పూజింపబడువాడా! కైకేయి కుమారునిచే స్తుతింప బడువాడా! వానరేంద్రునిచే నమస్కరింపబడువాడా! ఏ రామచంద్రా నీకు సదా వందనములు. వందనములు.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

28. ప్రసీద ప్రసీద ప్రచండప్రతాప!
ప్రసీద ప్రసీద ప్రచండారికాల!।
ప్రసీద ప్రసీద ప్రసన్నాను కంపిన్!
ప్రసీద ప్రసీద ప్రభో రామచంద్ర!॥

ఓ రామా! ప్రచండ ప్రతాపముగలవాడా! శత్రువులకు ఘోరమృత్యువు వంటివాడా! శరణాగతులను దయజూచు స్వామీ కడు ప్రసన్నుడవుకమ్ము.

28. భుజంగ ప్రయాతం పరంవేదసారం
ముదా రామచంద్ర స్వభక్త్యాచ నిత్యం।
పవన్ సంతతం చింతయన్ స్వాంతరంగే
స ఏవ స్వయం రామచంద్ర స్స ధన్యః॥

వేదసారము ఉత్తమము నగు ఈ రామ భుజంగ ప్రయాత స్తవరాజమును భక్తి శ్రద్ధలతో సంతోషముతో పఠించుచు ఈ స్తోత్రము మనస్సునందు సదా స్మరించువాడు కడు ధన్యుడు. అతడు శ్రీ రామచంద్ర స్వరూపుడే యగును.

30. దీప్యమానే తతస్తస్య లాంగూలాగ్రే హనూమతః।
రాక్షస్యస్తా విరూపాక్ష్యః శంసుర్దేవ్యాస్తదప్రియం॥

॥ ఇతి శ్రీ శంకరాచార్య విరచితం "రామభుజంగ ప్రయాత స్తోత్రం" సంపూర్ణమ్ ॥

– – –

Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute